
# బురద గుంటలు

పాలడుగు వెంకటేశ్వరరావు



'రాండి రాండి' అంటూ కళ్ళజోడుని సర్దుకుంటూ ఆహ్వానించిన ఆనందాన్ని చూస్తూ నిలబడిపోయాడు అంజయ్య.

'రాండి కూర్చోండి. అదేంటి ? అల్లాగే నిలబడిపోయేరూ ? మీతో చాలా విషయాలు చెప్పాలి' అంటూ చిర్నవ్వు నవ్వేడు ఆనందం. అంజయ్య అలాగే నిలబడిపోయేడు.

'–నాకూ కోర్టుకి టైము పోతుందనుకోండి అయినా మీతో మాట్లాడాల్సిన ఈ విషయం యొక్క ప్రాముఖ్యతని గురించి తెల్సినవాడ్ని గనుకా– పెద్దలైన మీ యెడల నాకు వున్న గవురవం దృష్ట్యానూ – నేను ఆగిపోయేను రాండి. మరీ... మనం మాట్లాడుకోవాలి.'

'చెప్పండి' అన్నాడు అంజయ్య నిలబడే

'అయ్యో. పెదలు, మీరలాగే నిలబడిపోయేరు నేను కూర్చుండిపోయి మీతో ఇలాగే విషయాలు ముచ్చటించనా?' నొచ్చుకున్నాడు ఆనందం.

'ఫర్వాలేదు. చెప్పండి' అంటూ గుచ్చి గుచ్చి చూసేడు అంజయ్య. ఆ చూపులు ముళ్ళేసుమా !

'మీరు అత్యంత ముఖ్యమయిన ఆ పని మీదే ఇక్కడికి వచ్చారని నాకు తెలుసును.'

'అంత ముఖ్యమయిన పని కాదనుకోండి. ధాన్యం అమ్మిన పైకం రావలిసి వుంటేను –ఆ పని మీద ఈ వూరు వచ్చాను. మీరు రమ్మన్నారని అమ్మణమ్మ చెప్పింది. సరే, ఏమిటో కనుక్కుని పోదాము. ఇలాగా వచ్చాముగదా అనీ–'

'వచ్చారు. అవునా ? శుభం. పోతే – అసలు విషయానికి వద్దాము. ఆ అబద్దాల్రావున్నాడు చూసారూ ?'

'ఏ అబద్దాల్రావ్ ?'

'అబ్బ ! వాడేనండీ అబద్దపు సాక్ష్యాలు చెప్పించడంలో పేరు పొందిన మనూరి ఆ కుళ్ళుగాడి కొడుకూ– నాకు ప్రత్యర్థిగా నిలిచి– నా కంట్లో ముల్లులాగ బాధపెడ్తూ వున్న పేరు మోపిన దొంగ ప్లీడరు అబద్దాల్రావు, మనవాడ్ని పట్టేసాడు పట్టేసాడండీ!'

'పట్టేసాడా ?' అంటే ఏమిటీ ?

'అవునండీ' వాడు మనవాడ్ని పట్టేసి మీ మీద వ్యాజ్యం వేయించే ప్రయత్నంలో వున్నట్టు రూఢిగా తెలిసింది. మొత్తం మన మన ఆస్తిపాస్తులన్నిటిమీదా బైండోవరు తెచ్చే ప్రయత్నంలో ఆ కాగితాలన్నిటి మీదా మనవాడి చేత సంతకాలు చేయించుకుని ఇవాళో రేపో కోర్టులో దాఖలు చేస్తాడని

నలుగురూ చెప్పుకుంటూ వున్నారు. ఇది ఏమికాలం ? కలికాలమా ? ! అయితే మాత్రం ? ఇంత దారుణమా ? కని, పెంచి విద్యాబుద్ధులు చెప్పించి అంతవాణ్ణి చేసిన స్వంత తల్లిదండ్రుల మీదే అంత దారుణ మయిన పగా ? అని ఎంతో వివరించి — ఏదో—తెలిసినవాణ్ణిగనుకా ఉడతాభక్తిగా మీకు గనుక నాకు తోచిన సాయం చేద్దామనిపించి— కుమ్మ అమ్మణమ్మ మనూరుకి ట్రిప్పు వేస్తుంటే ఆ పెద్దాయన్ని ఒకసారి రమ్మని చెప్పమని చెప్పిపంపించా '

అంజయ్య నిట్టూర్చాడు. ఆనందం కంటిన్యూ చేశాడు.

'అంతెగాదు, మొన్న ఆ పేట వయిపు వెళ్ళినప్పుడు—మనాడు గదా ఒకసారి చూసి కష్టం సుఖం విచారించి వద్దామని — ఆ ఇంట్లో అడుగు పెట్టానా ? ఆ అబద్దాలావుతో గుస గుసలాడుతూ వుండే వాడల్లా— మనాడు—అదే మనసత్యం,మొహాన్ని క్రూరంగా పెట్టి నన్ను పురుగున్నిసి పారేసినట్టు విదిలించికొట్టి— మిమ్మల్నిగురించి అవాకులూ చెవాకులూ పేలి — మీ అంతు చూస్తానని భీషణ మయిన ప్రతిజ్ఞ చేసేడు. పిత్రార్జితాన్ని అలాగ ముడ్డికింద వేసుకుని ఇష్టమొచ్చి నట్టు గంతులు వేయటానికి మీకేమీఅధికారం లేదనీ- అవసరమయితే కోర్టుల్లోనే బలా బలాలు తేల్చుకుంటామనీ మన సత్యం అంటూంటే ఆ అబద్దాలావుగాడు ఒకటే ముసి ముసి నవ్వులూ! పెద్దాచిన్నా అంటూ వుందీ, మంచి చెడూ గమనించాలీ, కన్నతండ్రిని అలాగ దూషించి కోర్టుకి ఎక్కుతాననటం నీకు తగదు నాయనా. కానీ, పెద్దా చిన్నా తారతమ్యం నీకు లేకపోయినా నాకు వుంది. అందువలన — అవసరమయితే పూజ్యులయిన మీ నాన్నగారి తరపున ఒక కొమ్ము కాసి ధర్మరక్షణకి నడుం కట్టడానికి నేనయితే వెనుకాడేది లేదూ' అని చెప్పి చక్కా వచ్చేసి మీకు కబురు చేసాను. ఇరవయి ఎకరాల సుక్షేత్ర మయిన భూమి తల్లి— అది ఏటేటా అందించే పసుపూ, పొగాకూ, ప్రత్తి మరియు ధాన్యరాశులూ — హాట్సే కని పెట్టుకుని వుండి, మూడు పువ్వులూ ఆరుకాయలుగా పచ్చగా సాగుతున్న ఈ సంసారం ఇవాగా ఈనాటికి గొడవలుపడి కోర్టుకి ఎక్కి నలుగురి నోళ్ళలో పడటం అన్న విషయం నాకు హృదయ శల్య వాయి నేను మూడుదినాల్నుండి సరిగా నిద్రయినా పోలేదు. అదలావుంచితే — ఈ వ్యవహారంలో మనం ఇక ఏమాత్రం వెనుకడుగు వేసి నలుగుర్లోనూ తల వంచుకొనటానికి అసలు వీలే లేదని తీర్మానించుకుని అందుకు సంబం ధించిన కాగితాలన్నీ తయారుచేసి...

అంజయ్య వెనుదిరిగి నాలుగడుగులు వేసాడు.

'ఆగండి. అంజయ్యగారూ. ఏమయిందీ? మనం నిదానంగా ఆలోచించాలి — '

'ఏంకాలేదు. సాయంత్రం వస్తాను. ఇంకా పైకం అందలేదు. అది తీసుకుని —'

'అలాగా ? సరే. అలాగే అన్నీ సమకూర్చు కునే మనమూ రంగంలోనికి వురుకుదాం. మీరేం కంగారు పడవద్దు. అవటానికి పిత్రార్జితమే అయినా అందుమీద మీకు గల సంపూర్ణమయిన హక్కుల్ని బలపరిచే మద్రాసు హైకోర్టు జడ్జిమెంట్లుని కాపీలు తీసి రడీగా వుంచాను. విజయం మనదే. దీన్తో వాళ్ళ పొగరణిగి...'

ఆసరికి అంజయ్య గేటుదాటి పోయాడు. 'దొంగ ముండా కొడుకు! ఏమీ తెలియనట్లు నీరుకావి పంచా లాల్చీ ధరించి — ముడ్డి క్రింద చేరిన ఆ లక్షల్ని గట్టిగా పట్టుకుని కూర్చున్న — వింత వున్నా ఏమీ లేనట్టుగా కూతలు కూసే ఈ బంగారు బాతుని పట్టే మచ్చికచేసి దారికి తెచ్చే రకరకాల పద్ధతుల గురించి ఆలోచనలో పడ్డాడానందం—ముందు ముందు గొప్పగొప్ప కేసుల్ని పట్టి యమగా వాదించి గెల్చి లక్షల్నార్జించాలన్న పట్టుదల గలిగిన లాయరానందం — మళ్ళీ వస్తాడుగా ముసలాడు! అని సంతోషించగా—మధ్యాహ్నపు యెండ దంచేస్తూ వుంది.

* * *

ముందు వరండాలో ఏదో చప్పుడయితే తలుపుని వారగా తీసి చూసిన సత్యవతి వులిక్కి పడింది. గుండె దడదడలాడింది. ఎగిసిపడే గుండెల్ని అదిమి పట్టుకుని గబగబా వెనుక వరండాలోకి వెళ్ళి చెంబుతో నీళ్ళూ, గ్లాసుతో మంచినీళ్ళూ, తుడుచుకోవటానికి తువ్వాలూ తెచ్చింది.

కాళ్ళు కడుక్కొని, గటగటా మంచినీళ్ళు తాగి ఉస్సురంటూ తువ్వాలుతో మొహం తుడ్చుకుని సోఫాలో కూర్చున్నాడు. ఫ్యాను వేసింది సత్యవతి.

'అబ్బాయి ఏడీ ?'

'హాస్పటల్‌కి వెళ్ళారండి

భోజనానికి రాడా ?'

'ఆపరేషన్లున్నాయి. సాయంత్రానికే వస్తాను. క్యారియరు పంపించ' మన్నారండి.

'సర్లే. అతను వచ్చేదాకా కూర్చుంటాను.'

'మీ భోజనం ? రెండు నిమిషాల్లో తయారుచేస్తాను.'

'అవసరం లేదమ్మా చేసే వచ్చాను. ఇదుగో ఇందులో సున్నుండలున్నాయి. వాడికి ఇష్టమని మీ అత్త చేసి ఇచ్చింది లోప లుంచమ్మా '

అవి తీసుకెళ్ళి లోపలుంచి ఆశ్చర్యంలో మునిగిపోయింది సత్యవతి. ఎన్నో ఆశలు పెట్టుకున్న కొడుకు ప్రేమించి పెళ్ళిచేసుకుని వంశప్రతిష్ఠని మంట గలిపాడని నానాగొడవా చేసి, రాకపోకలు నిలిపేసి, సంబంధాల్ని తెంపేసుకుని, రెండు సంవత్సరాల్నించీ దూరంగా వుంటున్నా ముసలాయనవని గట్టుకుని రావటంలో గల విశేషమేమిటా అన్న ఆలోచనలో పడింది సత్యవతి. ఫ్యానుగాలికి అలసిపోయిన ముసలాయన నిద్రలోకి జారి పోయాడు.

'అమ్మాయీ. ఏం చేస్తున్నావూ ?'

'ఏం లేదండి '

'మీ ముసలాయన వచ్చినట్టున్నాడే ? తగని మనిషి సుమా ! ఇన్నాళ్ళూ కోతి గంతులు వేసి తగుదునమ్మా అంటూ ఇప్పు డెందుకు తగలడినట్లో ? మనిషన్నాక ఆ మాత్రం పౌరుషమన్నా వుండద్దా ? అన్నట్టు ఆ మధ్య మనూరుకి పోయివచ్చానమ్మాయీ.

### విలువలు

అవినీతిపరుడు అప్పుడు
తులసివనంలో గంజాయిమొక్క;
తులసిని నమ్ముకుంటే
నోట్లో దుమ్మేనని
దమ్ మారో దమ్ అంటూ
గంజాయినెందరో
గర్వంగా అమ్ముతుంటే
నీతిపరుడు యిపుడు
గంజాయివనంలో తులసి మొక్క !

— పిప్పళ్ళ సూర్యప్రకాశరావు

# సినిమాతారలు

శ్రీదేవి,సుజాత,జయసుధ,జయప్రద ల ఫొటోలసెట్టు 5రూ ఏ యన్నార్, ఎన్టీఆర్,శోభన్‌బాబు,కృష్ణ,కృష్ణంరాజు ల ఫొటోలసెట్టు 6రూ పాటగాయకుడు ఘంటసాల, పాటగాయకుడు S P బాల సుబ్రహ్మణ్యం ఫొటోలసెట్టు 4 రూ సినీతారల అడ్రసుల పుస్తకం 2 రూ ఈ క్రింది అడ్రసుకు ఎం ఓ చేసిన వారికి పంపబడును

వై.కె.మూర్తి
దానంవారివీధి-విజయవాడ.2.



డా॥ పి. వి. కె రావ్, B. A.,

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావుస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.



భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ

3 మొదటి బహుమతులు

రూ.1,00,000 ఒక్కొక్కటి

మొత్తము బహుమతుల విలువ: రూ 6,00,000

బహుమతుల మొత్తము : 33,504

3 సిరీసులకు చేర్చి:

| | | | |
|---|---|---|---|
| 3 మొదటి బహుమతులు | రూ | 1,00,000/ | ఒక్కొక్కటి |
| 3 రెండవ బహుమతులు | రూ | 15,000/ | ఒక్కొక్కటి |
| 3 మూడవ బహుమతులు | రూ | 5,000/ | ఒక్కొక్కటి |
| 15 నాల్గవ బహుమతులు | రూ | 1,000/ | ఒక్కొక్కటి |
| 30 ఐదవ బహుమతులు | రూ | 500/ | ఒక్కొక్కటి |
| 150 ఆరవ బహుమతులు | రూ | 100/ | ఒక్కొక్కటి |
| 300 ఏడవ బహుమతులు | రూ | 50/- | ఒక్కొక్కటి |
| 3,000 ఎనిమిదవ బహుమతులు | రూ | 10/ | ఒక్కొక్కటి |
| 30,000 తొమ్మిదవ బహుమతులు | రూ | 5/ | ఒక్కొక్కటి |

త్వరపడండి! నేడే మీ టికెట్ కొనండి

టికెట్ ఖరీదు రు.1/-

ఎం.వి.యస్.ప్రసాదరావు, I.A.S.,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్ అండ్
డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.
10-1-495/2/1, ఎ సి గార్డ్స్. హైదరాబాద్-500 004

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

ASP/B/T/8120


# బురదగుంటలు

మీ అత్త అగుపించింది రామరామ అది నోరా ?! నిన్నూ, మీ ఆయన్నీ కటే తిట్టటం. వినలేక 'అలాగ అనటం నీకు తగదమ్మా వదినా' అన్నానా — నామీద ఇంత ఎత్తున ఎగిరింది మీ అత్త! పోన్లే 'పెద్దవాళ్ళు ఎప్పుడూ చెడ్డ వాళ్ళు కారూ అనుకుని నేనే వూరుకున్నాను. వాళ్ళు 'మీ ఆయన్ని పట్టుకుని మనసు విరిచేసి— మళ్ళీ పెళ్ళి చేసే ప్రయత్నాలు వాళ్ళు ముమ్మరంగా సాగిస్తున్నట్లు నలుగురూ అనుకుంటున్నారమ్మా అది విని ఆపుకోలేక నీకు చెపుదామని వచ్చాను. పోన్లే అలాగు కన్నీరు పెట్టుకోవద్దమ్మా, భగవంతుడ్ని ప్రార్థించు. రోజూ తులసిపూజ చెయ్యి. నీ భర్త మంచి వాడవాలిగాని నిన్ను ఎవరేం చెయ్యగలరూ? ధైర్యంగా వుండమ్మా. బహుశా ముసలాయన ఆ ప్రయత్నాల్లో వచ్చినట్టుగా నా కనిపిస్తూ వుంది జాగర్త. నువ్వలా ఏడవవద్దు తల్లీ. ఒకవేళ అవసరమయితే- కోర్టు పరంగా ని తరఫున చర్యలు తీసుకుంటానికి మా బ్బాయి ఆనందం వున్నాడు చెపుతాను మరి వస్తా నమ్మాయి. ధయిర్యంగా వుండు మరి!'

ఒక కలలో లాగ లీలగా ఆ మాటలు వినిపించి— గభాలున కళ్ళు తెరిచాడు అంజయ్య ఆసరికి గేటు దీసుకుని రోడ్డు ఎక్కిన అమ్మణమ్మ అతనికి కనపడలేదు

సత్యవతి చాలాసేపు దుఃఖించింది. లోలోపలే కుంపటిలాగ కుమిలిపోయింది.

తనకి అన్యాయం చేయవద్దని భగవంతుడ్ని ప్రార్థించింది.

ఎంత వద్దనుకున్నా- ఆ వెక్కిళ్ళు తలుపు సందుల్నించి అంజయ్య చెవుల్దాకా వచ్చాయి. చుట్ట ముట్టించుకుందామనుకున్న అంజయ్య ఆ ప్రయత్నాన్ని ఆపి తలుపు దగ్గరికి వెళ్ళి నిలబడ్డాడు.

'అమ్మాయీ?' అని బొంగురుగొంతుతో పిలిచాడు అంజయ్య.

సత్యవతి ఉలిక్కిపడింది. లేచి నిలబడి తడిసిన మొహాన్ని చీర చెఱగుతో తుడుచు కుంది.

'అమ్మాయీ? ఎందుకు ఏడుస్తున్నావు? ఏమయింది?' అన్నాడు.

ఆ ప్రశ్నకి శోకం కట్టలు తెంచుకుంది. గబగబ వచ్చి అతని పాదాలు పట్టుకుని—

'మామగారూ! నేను తప్పుచేస్తే నన్ను మీ యిష్టం వచ్చినట్టు అనండి. కాని - నాకు అన్యాయం చేయకండి. నా కడుపులో పెరుగుతూ వున్న మీ వంశోద్ధారకుడ్ని దిక్కులేని వాడ్ని చెయ్యకండి' అంది దీనంగా చూసింది. వెక్కిళ్ళు పెట్టింది.

అంజయ్య నిరుత్తరుడయిపోయాడు.

ఆమె అన్న వంశోద్ధారకుడి మాట అతని నరనరాల్లో నూ వుత్సాహాన్ని ఉత్తేజాన్ని కలిగించింది. కాని- విచిత్రమయిన ఈ పరిస్థితి అయోమయంగానూ అనిపించింది.

'వూరుకోమ్మా ఏడవకు లే లేచిమొహం కడుక్కో నువ్వు నా బిడ లాంటి దానివి. ఏ పరిస్థితిలోనూ ఏ తండ్రీ తన బిడ్డకి అన్యాయం చెయ్యడు. తనకడుపునే చించుకుని కాళ్ళమీద పడనేసుకోరు' అని పరిస్థితిని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేశాడు, అంజయ్య.

సత్యవతి లేచి- ఎగబిలుస్తూ లోపలికి వెళ్ళి మొహం కడుక్కుని వచ్చింది. వస్తూ గ్లాసు నిండా మజ్జిగ తెచ్చి అందించింది. అది గుటుక్కున తాగి గ్లాసు పక్కన పెట్టి- త్రేన్చి-

'అమ్మాయీ! నేనూ మీ అత్తా వట్టి పిచ్చిమనుషులం. బోళాశంకరుళ్ళం. పాత కాలపు వాళ్ళం. అయితే మాత్రం- మాతో మీకు ఈ ఆటలేమిటి తల్లీ?' అన్నాడు.

సత్యవతి కళ్ళు పెద్దవి చేసి అల్లార్చింది ఆశ్చర్యంగా!

'ఇందాక నేను నిద్రలో బడ్డప్పుడు ఏవో మాటలు లీలగా వినిపించాయి. అదంతా కలేమోనని అనుకున్నాను ఎవరా వచ్చిందీ?'

'మనూరే'

'అమ్మాణమ్మా?'

అవునని తలూపింది సత్యవతి.

'అర్థమయిందమ్మాయి. అంతా అర్థమయింది. ఆవిడ సామాన్యురాలు గాదు గుడ్డముక్కల్తో బొమ్మలాడిస్తుంది జాగర్త! ఇకనించి ఆ తల్లిని నీ గడపదొక్కనీకు ఇప్పటి నీ ఏడుపుకి అసలు కారణం ఆ తల్లి మాటలు అవునుగదా! ఆ తల్లి నీళ్ళతోనే కొంప లంటించగలదు. సంసారాల్ని బజారికి లాగగలదు. నేనిక జరూరుగా మనూరు పోవాలి. అవతల పొలం పన్లు! అబ్బాయొస్తే, నేనొచ్చివెళ్ళానని చెప్పు. ఈ వుత్తరం అతనికియ్యి.' అని- పాదాలంటిన సత్యవతిని ఆశీర్వదించి బయట పడ్డాడు.

సాయంత్రం సత్యం - ఇల్లు చేరేదాకా ఆత్రంగా ఎదురు చూసింది సత్యవతి.

టానిక్కు సీసాలూ, పళ్ళు ఫలాలూ తీసుకుని ఇల్లు చేరిన సత్యాన్ని ఆత్రంగా కౌగిలిలో బిగించింది సత్యవతి. ఆమె మొహంలో కొత్త వెలుగుల్ని చూసి గ్రహించి-

'ఏమిటి విశేషం?' అన్నాడు సత్యం నవ్వి.

'ఏమీలేదు'అంది అతని చొక్కా గుండీలు తీస్తూ, సత్యవతి.

'ఏమీ లేకపోవటమేమిటి? ఏదో వుందని అమ్మాయిగారి కళ్ళు చెప్తుంటే!'

సత్యవతి నవ్వింది. 'మీ నాన్నగారు వచ్చి వెళ్ళారు' అని చెప్పి- ఆ వుత్తరం లతనికి అందించింది.

''ఒరే అబ్బాయీ! కడుపుతీపి నాపుకోలెక ముసలామె గోలబెట్టింది. అందువలన పంతాలూ పట్టింపులూ ఇకవద్దని స్వయంగా చెప్దామని నేనే పనిగట్టుకుని వచ్చాను. ఈ స్పర్థలూ ద్వేషాలూ రొచ్చుగుంటలు. చిలిపివాళ్ళు కావాలని వాటిల్లో వుచ్చ పోస్తారు. స్వార్థపరులు కొంతమంది ఆ గుంటల్లోనే చేపలు పడదామని గాలాలు వేసుకుని తయారవుతారు మనూరు మనూరు అంటూ- మన కళ్ళల్లో కారం చల్లి నిప్పు పెట్టాలని చూసిన ఆ ఆనందం, అమ్మాణమ్మా, అబద్ధాలాన్రా అటువంటోళ్ళే. నవ్వుడిగితే-అసలు తప్పు మనదే. తప్పులు చేయటం మనిషన్నవాడికి తప్పదు గని ఆ తప్పుల్ని సరిదిద్దు కుంటంలోనె అసలు గొప్పదనం వుంది అందువలన ఆ తప్పుల్ని సరిదిద్దుకొని- మనం పుట్టించుకున్న ఆ బురదగుంటల్ని పూడ్చుకుని సుభమయిన గాలిపీల్చుకోవటానికి ప్రయత్నించటం మన ధర్మం గదా ఆ పయత్నమే ఇవాళ నేను రావటం మన మన గొడవలు ఎట్టా వుండిచచ్చినా- మనల్ని కట్టుకున్న కర్మానికి నీ తల్లినీ, మా కోడలు పిల్లనీ - ఏడిపించకుండా నడవాలనేదే నా సంకల్పం అలా కాపోతే మనిద్దరం కూడా- రేపు కొడుకుల్ని అందించబోయే 'ఆ బుడ్డాడి'కి సంజాయిషీ ఇచ్చుకోవాల, తప్పదు. అందువలన నువ్వు గతమంతా మర్చిపోయి ఎల్లుండి శ్రావణ శుక్రవారం నాటికి అమ్మాయిని దీసుకుని మనింటికొచ్చి మనాడివి అని అనిపించుకోమని నా ఆడ్డరు. మేమిద్దరం మీ ఇద్దరి కోసం ఆనాళ ఎదురు తెన్నులు చూస్తా వుంటాము చాలాచాలా రాశాను. ఇకవుంటారా అబ్బాయా, - ఇట్లు నీ తండ్రి నూరపనేని సీతారామాంజనేయ చక్రవర్తి వ్రాలు'

ఉత్తరం చదివి తలెత్తి చూసాడు సత్యం. అతని కళ్ళనిండా మెరుపుల!

సత్యవతి అతన్నే చూస్తూ వుంది.

అతని మొహంలో చిరునవ్వుల మొలకలు. ఆ నవ్వులు పువ్వుల్లా విరిసి సత్యవతిని ముట్టడించగా - సత్యవతి సర్వం మరచి కిలకిలా నవ్వింది.

